క్లుప్తంగా

సిమెంటు రోడ్డుకు నిధులు మంజూరు

కలికిరి : మండలంలోని మునెళ్ళపల్లె గ్రామం మూరేవాండ్లపల్లెలో రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో స్థానికులు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎంపీ పీవీ మిథున్ రెడ్డిని కలిసి నూతన రోడ్డు ఏర్పాటుకు విన్నవించారు. ప్రజల వినతి మేరకు ఎంపీ స్పందించి రూ.15 లక్షలు ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు కేటాయించారు. దీంతో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు రఘు ఆధ్వర్యంలో గురువారం నిర్మాణ పనులు ప్రారంభించారు. ఏళ్ళ తరబడి నెలకొన్న రోడ్డు సమస్య తీరుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్వయం సహాయక సంఘాలకు విరివిగా రుణాలు

పీలేరురూరల్ : స్వయం సహాయక సంఘాలకు డీసీసీ బ్యాంకు విరివిగా రుణాలు తక్కువ వడ్డీతో ఇస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక బోడేషావలి దర్గాలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో 13 స్వయం సహాయక సంఘాలకు రూ. కోటి వరకు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. ఒక్కో గ్రూపునకు రూ. 20 లక్షలు రుణం ఇస్తామని, వడ్డీరేటు 9 శాతం మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. అసిస్టెంట్ మేనేజర్ రెడ్డిశ్రావణ్, సీసీలు రాఘవరెడ్డి, బాబు పాల్గొన్నారు.

ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లకు బహుమతులు

పీలేరురూరల్ : స్థానిక ఆర్టీసీ గ్యారేజీలో గురువారం ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లకు బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం బి. కుమార్ మాట్లాడుతూ డ్రైవర్ వి.ఎల్. నాయుడు 78 లీటర్లు, డ్రైవర్ బీఆర్‌సీ నాయక్ 77 లీటర్లు డీజిల్ పొదుపు చేసి బహుమతులు సొంతం చేసుకున్నట్లు తెలిపారు. గ్యారేజీ ఎంఎఫ్ హరినాథరెడ్డి, ఎస్టీఐ బాబునాయక్, ఏడీసీ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గలమ్మ ఊరేగింపు

రామసముద్రం : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న శ్రీదుర్గలమ్మ జాతర గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గలమ్మ గుడిని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. గురువారం రాత్రి అమ్మవారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో గ్రామ వీధుల్లో బళ్లారి డ్రమ్ముల వాయిద్యాల నడుమ బాణసంచా పేల్చి ఊరేగింపు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి కర్పూర హారతులు అందించి మొక్కులు తీర్చుకున్నారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలందించండి

కలికిరి : పేదలకు మెరుగైన వైద్య సేవలందివ్వాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పవన్ కుమార్ గురువారం పీలేరులో ఎమ్మెల్యేని కలిసి, ఆసుపత్రి అభివృద్ధిపై చర్చించారు. ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాలపై నివేదికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశించారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం



వాల్మీకిపురం : వాల్మీకిపురం పడమర పొలిమేర ధర్మపథంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి సమూహ దేవాలయంలో గురువారం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ కల్యాణ మండపంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి వేదపండితుల సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు స్వామివారి వారి కళ్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, అన్నదానం చేశారు.

17న ఉచిత వైద్య శిబిరం

మదనపల్లె సిటీ : చౌడేశ్వరీదేవి జయంతి పురస్కరించుకుని ఈనెల 17న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు రామచంద్ర తెలిపారు. ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం వరకు వైద్యులు వెంకటేష్, కవిత, బాలాజీ, విజయకుమార్, విజయదుర్గ వైద్య సేవలు అందిస్తారన్నారు. అన్ని రకాల జబ్బులకు ఉచితంగా మందులు అందజేస్తామన్నారు.

విలేజ్ క్లినిక్‌లలో ఓపీ సంఖ్య పెంచాలి

కలికిరి : వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లలో ఓపీల సంఖ్య మరింత పెంచాలని డీపీఎంవో డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. మండలంలోని కలికిరి–1 విలేజ్ క్లినిక్ ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ క్లినిక్‌లలో అందుతున్న సేవలపై వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, వలంటీర్ల ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ పావని, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



సేవకు సలాం



ఆపద సమయంలోనూ అండగా

ఆమె పేరు ఎస్.నహీన. తంబళ్లపల్లె మండలం కుక్కరాజుపల్లె వలంటీరుగా పనిచేస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించడం, ఆపద సమయాల్లో అందరికీ అండగా నిలవడంలో ముందుంటుంది. కోవిడ్ సమయంలో దాతలు ఇచ్చిన కూరగాయలను వాహనంలో పెట్టుకుని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అందజేసి తన సేవాతత్పరతను చాటుకుంది. ప్రతి కుటుంబంలోనూ ఓ సభ్యురాలిగా గుర్తింపు పొంది ప్రజల మన్ననలు పొందుతోంది. – తంబళ్లపల్లె



వలంటీరు సేవలు మరిచిపోలేం



కోవిడ్ మహమ్మారి భయాందోళన, మరోవైపు ఒక ఇంటి నుంచి మరో ఇంటికి వెళ్లలేని పరిస్థితి. వండుకుని తినేందుకు కూడా కూరగాయలు కొందామంటే మార్కెట్లు ఉండేవికావు. అలాంటి సమయంలో మా వలంటీరు నహీన దాతల సహకారంతో కూరగాయలను ఇంటింటికి అందజేసింది. ఆమె మాకు అందించినన సేవలు ఎప్పటికీ మరిచిపోలేం. – నౌజియా, కుక్కరాజుపల్లె, తంబళ్లపల్లె

కరోనా సమయంలోనూ తోడుగా..

ఈ చిత్రంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న వలంటీరు పేరు వెంకటేశ్వర్లు. ఇతడు పీలేరు పట్టణం జేకే నగర్ ప్రాంతంలో వలంటీరు. కరోనా తీవ్రంగా ఉన్న సమయంలో ఇంటి నుంచి జనం బయటకు రాలేని స్థితిలో ఉండగా నేనున్నా అండగా.. అంటూ వెంకటేశ్వరర్లు తన పరిధిలోని పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసరులు సరుకులు, శానిటరీ వస్తువులు పంపిణీ చేసి శభాష్ అనిపించుకున్నాడు. – పీలేరు



నిత్యావసరాలు అందించి ఆదుకున్నాడు



కరోనా సమయంలో ఇంటి నుంచి బయట రావాలన్నా భయపడే పరిస్థితి. ఇంటికి కావాల్సిన వస్తువులు తెచ్చుకోవాలన్నా ఆర్థిక పరిస్థితి బాగోలేక ఇబ్బందిగా ఉండేది. సరుకులు కూడా దొరికేవి కావు. ఇలాంటి సమయంలో మా గ్రామ వలంటీరు నిత్యావసరాలు తెచ్చి ఇచ్చాడు. కరోనా పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపి మందులు కూడా పంపిణీ చేశాడు. – హసీనా, జె.కె. నగర్, పీలేరు.

కోవిడ్‌లోనూ ధైర్యంగా సేవలు

కరోనా, లాక్‌డౌన్ కాలంలో ఇంట్లో నుంచి ఎవరు బయట రావాలన్నా భయపడే పరిస్థితి. అటువంటి కరోనా సమయంలో కలికిరి ఇందిరమ్మకాలనీని రెడ్ జోన్‌గా ప్రకటించారు. పాజిటివ్ రోగులను గుర్తించి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, అవసరమైన వారిని క్వారంటైన్‌కు తరలించడం, వారి కాంటాక్ట్‌లను గుర్తించి కోవిడ్ పరీక్షలు చేయించడంలో వలంటీరు భానుప్రకాష్ ధైర్యంగా ముందుకు వచ్చి చురుకైన పాత్ర పోషించాడు. తాను రక్షణ చర్యలు తీసుకుంటూ, ప్రజలకు సేవలందించాడు. ఇంటింటి ఫీవర్ సర్వేలో పాల్గొని కరోనా లక్షణాలున్న వున్న వారికి కోవిడ్ పరీక్షలు చేయించి, హోం ఐసోలేషన్‌లో ఉన్న వారికి అవసరమైన మందులు ఇంటి వద్దకే చేర్చాడు. స్థానికులు ఇప్పటికీ వలంటీరు భానుప్రకాష్ సేవలను గుర్తుచేసుకుంటూ అభినందిస్తుంటారు. – కలికిరి



సొంత బిడ్డలా చూసుకున్నారు



కరోనా సమయంలో ఎవరు బతుకుతారో.. చనిపోతారో తెలీని దుర్భర పరిస్థితి. ఇంట్లోవారే పలకరించలేని స్థితి. అప్పుడు మా వలంటీరు భానుప్రకాష్ ఎంతో అండగా నిలిచాడు. అవసరమైన నిత్యావసరాలు సైతం ఇంటికి చేర్చాడు. మాస్కులు, శానిటైజర్ అందచేశాడు. ప్రతి నెలా 1వ తేదీన ఉదయాన్నే పింఛను అందించాడు. సొంత బిడ్డలా సేవలందించాడు. – అలివేలమ్మ, ఇందిరమ్మకాలనీ, కలికిరి

ఆరోగ్యం బాగోలేనప్పుడు నేనున్నానంటూ..

ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు వెంకట్రమణ. పెద్దతిప్పసముద్రం మండలం టి.సదుం పంచాయతీలో వలంటీరుగా పని చేస్తున్నాడు. ఇదే పంచాయతీలోని చెన్నరాయునిపల్లెకు చెందిన అమీనాబి అనారోగ్యంతో బాధపడుతూ తంబళ్ళపల్లెలో ఉండగా ఆమెకు పింఛను అందించి సాయపడాలని వెంట్రమణ అనుకున్నాడు. సొంత ఖర్చులతో తంబళ్లపల్లెకు వెళ్లి పింఛను అందజేశాడు. 55 కిలోమీటర్ల దూరం ప్రయాణించి కూడా భారంగా భావించలేదు. – పెద్దతిప్పసముద్రం



55 కిలోమీటర్లు వచ్చి పింఛను డబ్బు ఇచ్చాడు

నా పేరు అమీనాబి. నాకు ఆరోగ్యం సక్రమంగా లేకపోవడంతో తంబళ్ళపల్లెలో ఉండే నా కొడుకు ఖాదర్‌వలి ఇంట్లో ఉంటూ ఆస్పత్రికి వెళ్ళి వచ్చేదాన్ని. ఒకటో తేదీ వచ్చే సరికి పింఛను సొమ్ము కోసం ఊరికి ఎలా వెళ్ళేది అని ఆలోచిస్తుండగా మా వలంటీరు వెంకట్రమణ తంబళ్ళపల్లెలోని మా కొడుకు ఇంటికి వచ్చి నా వేలి ముద్రలు తీసుకుని పింఛన్ సొమ్ము ఇచ్చాడు. సుమారు 55 కిలోమీటర్ల దూరం వచ్చి వలంటీరు డబ్బు ఇస్తుంటే నాకు సంతోషం కలిగింది. – అమీనాబి, చెన్నరాయునిపల్లె, పెద్దతిప్పసముద్రం మండలం

జగనన్న ప్రభుత్వంలో

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించినట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గురువారం మండలంలోని యర్రగుంట్లపల్లె పంచాయతీ ముడుపుల వేములవారిపల్లె, దేవలవారిపల్లె, చక్కెరవాండ్లపల్లె, బసిరెడ్డిగారిపల్లె, బెస్తపల్లె, కురవపల్లె తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. నాలుగేళ్లుగా ప్రభుత్వం నుంచి అందిన లబ్ధి చదివి వినించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలు తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముడుపులవేములవారిపల్లె తాగునీటి సమస్య గురించి, హౌసింగ్ లబ్ధిదారుల సమస్యల గురించి ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సాఆర్‌సీపీ ప్రభుత్వంలో ఏ పథకం కావాలన్నా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, సర్పంచ్‌లు చంద్రారెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, హబీబ్‌బాషా, ఎంపీటీసీ అమరనాథరెడ్డి, వైస్ సర్పంచ్ బుల్లెట్ శేఖర్, నాయకులు దినచంద్రారెడ్డి, బాలంనరేంద్రరెడ్డి, సురేంద్రరెడ్డి, ధర్మరాజు, ఎస్.వి. చలపతి, రమణ, నీరజ, సహదేవ, మోహన్ బాబు, కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

క్రీడలతో మానసిక ఉల్లాసం

- ఎమ్మెల్యే నవాజ్‌బాషా
- మదనపల్లె క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం

మదనపల్లె : క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషా అన్నారు. గురువారం రాత్రి స్థానిక మిషన్‌కాంపౌండ్ మైదానంలో మదనపల్లె క్రికెట్ లీగ్ 20–20 పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే తనయుడు ఫాజిల్ అక్బరీ మొదటి మ్యాచ్‌కు టాస్ వేశారు. ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీవాసులురెడ్డి కౌన్సిలర్ చంద్రశేఖర్, జేఎంసీ కార్యదర్శి, పీడీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

ఐటీఐలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

తంబళ్లపల్లె : స్థానిక టీఎన్ వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో 2023–24 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని టీవో నాగరాజు తెలిపారు. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, సివిల్ ట్రేడ్‌లలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు రెండవ విడత దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదోతరగతి పాస్, ఇంటర్ పాస్/పెయిల్ అయిన విద్యార్థులు ఈ నెల31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను స్థానిక ఐటీఐలో డిసెంబర్ 3వ తేదీలోగా వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు.

పేదల సంక్షేమం కోసమే జగనన్న సురక్ష

కలికిరి : పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని గుట్టపాళెం, మేడికుర్తి గ్రామ సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష క్యాంప్‌లు నిర్వహించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, తహసీల్దారు భాగ్యలత, ఎంపీడీవో గంగయ్య, డీటీ సయ్యద్ అహ్మద్, సర్పంచ్ నాగవేణి, ఎంపీటీసీ అల్లాబక్షు, సచివాలయాల మండల కన్వీనర్ రెడ్డెప్ప, ఎంఈవో కరీముల్లా, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

పీలేరురూరల్ : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ధనుంజయలు అన్నారు. గురువారం మండలంలోని గూడరేవుపల్లె, పీలేరు పట్టణం ఐదవ గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గూడరేవుపల్లెలో 201, ఐదవ గ్రామ సచివాలయంలో 742 ధృవ పత్రాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ జయమ్మ, ప్రత్యేకాధికారి నాగరాజ, సర్పంచ్ నీలిమ, పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో..

వాల్మీకిపురం : మండలంలోని మంచూరులో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ పాల్గొని లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో మంచూరులో రూ. కోటి 70 లక్షలతో శ్రీ సోమేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులను చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫిరోజ్‌ఖాన్, ఎంపీటీసీ రెడ్డెమ్మ, నాయకులు శంకర్ రెడ్డి, చిన్న, నాగరాజ, పంచాయతీ కార్యదర్శి పాండురంగం, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, పాల్గొన్నారు.



తంబళ్లపల్లె : లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న స్పెషల్ ఆఫీసర్, ప్రజాప్రతినిధులు

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట : జగనన్న సురక్ష ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నామని తహసీల్దార్ రఫీక్ అహ్మద్ అన్నారు. గురువారం మండలంలోని గోళ్లపల్లెలో జగనన్న సురక్ష సభ నిర్వహించారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, వైస్ఎంపీపీ ఖాదర్‌వలీ, సర్పంచులు పుష్పలత, సాంబశివ, రుక్మిణీ, ప్రత్యేక ఆహ్వానితులు అరుణ్‌కుమార్‌రెడ్డి, ఏపీఎం మురళీ, ఏపీఓ మంజుల, పంచాయతీ కార్యదర్శి జీవీఎన్.మూర్తి పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న సురక్ష

కలకడ : జగనన్న సురక్ష పేదలకు వరం లాంటిదని ఎంపీపీ శ్రీదేవి, సింగల్‌విండో అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ రవికుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుడిబండ, బాలయ్యగారిపల్లె సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, టీడీ చంద్రశేఖర్, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు, బాలయ్యగారిపల్లె ఎంపీటీసీ సుజాత, ఆర్‌పీ, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో..

తంబళ్లపల్లె : మండలంలోని బాలిరెడ్డిగారిపల్లెలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ సందప్ప లబ్ధిదారులకు పలు రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ అప్పిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సురేంద్రనాథ్, నాయకులు గంట్ల సురేంద్ర, నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ : మండలంలోని గుర్రంకొండ–2, సరిమడుగు సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ ఖాజాబీ, ఎంపీడీవో వెంకటేశులు 724 మందికి ఉచితంగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సద్రీన్ ముక్తియార్, మండల స్పెషలాఫీసర్ లాల్‌స్వామి, సర్పంచ్ రామలక్ష్మమ్మ, ఉపసర్పంచ్ కొండేటి సుమలత, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, ఎంపీటీసీ ఖాదిర్, హౌస్‌ఫెడ్ కార్యదర్శి గయాజ్, పంచాయతీ కార్యదర్శులు విశ్వనాథ్, మణికుమార్, నిస్సార్, వీఆర్వోలు అన్వర్, ముక్తియార్ పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో..

పెద్దతిప్పసముద్రం : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తుమ్మరకుంటలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ లోకేష్ రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, తహశీల్దార్ విద్యాసాగర్ లబ్ధిదారులకు పలు రకాల ధృవీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు.



వాల్మీకిపురం : లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్



కలికిరి: ధృవపత్రం అందచేస్తున్న సర్పంచ్ వెంకటరెడ్డి, తహసీల్దారు భాగ్యలత



కలకడ : ధృవపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ శ్రీదేవి, తదితరులు

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

కలికిరి : ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థినులు ఇడుపులపాయ, ఎచ్చెర్ల(శ్రీకాకుళం) ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు ఎంపికయ్యారు. కలికిరిలోని ఏపీఎంజేపీ వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాల నుంచి ఎం.హారిక, ఎ.హారిక ప్రియ, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నుంచి వి.ప్రహర్షిత, పి.ప్రన్విత, రాయలసీమ హైస్కూల్ నుంచి బి.రూప, ఐఐఐటీకి ఎంపికైన వారిలో ఉన్నారు.

నిమ్మనపల్లె హైస్కూల్ నుంచి..

నిమ్మనపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల(తెలుగు) విద్యార్థులు నలుగురు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం అంజాద్‌అలీఖాన్ తెలిపారు. వీరిలో నిమ్మనపల్లెకు చెందిన నిహారిక, ముష్టూరు దిగువపల్లెకు చెందిన ప్రతిభ, వెంకోజీరావుగారిపల్లెకు చెందిన సీతూరెడ్డి ఇడుపులపాయ క్యాంపస్‌లో సీటు సాధించారు. తవళం నల్లంవారిపల్లెకు చెందిన శేషాద్రి శ్రీకాకుళం క్యాంపస్‌కు ఎంపికయ్యారు.

పెద్దతిప్పసముద్రం నుంచి..

పెద్దతిప్పసముద్రం : మండలానికి చెందిన నలుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఎంఈఓ నారాయణ తెలిపారు. మండల కేంద్రంలో తెలుగు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి లిఖిత్‌కుమార్ రెడ్డి, నాగేశ్వరి, మోడల్ స్కూల్‌కు చెందిన అమర్‌కిరణ్, రంగసముద్రం హైస్కూల్‌లో చదివిన ప్రత్యూష ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు చెప్పారు.

కేవీపల్లె నుంచి ముగ్గురు..

స్థానిక ఏపీ మోడల్‌స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డిప్రదీప్ తెలిపారు. కె. రెడ్డిభవ్య, ఎ. మునిప్రసన్న, కె. రుచిత ట్రిపుల్‌ఐటీకి ఎంపికైనట్లు చెప్పారు.

నర్సరీ యజమానులు నిబంధనలు పాటించాలి

నిమ్మనపల్లె : నర్సరీలు నిర్వహిస్తున్న యజమానులు ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని మదనపల్లె డివిజన్ హార్టికల్చర్ అధికారి ఈశ్వరప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో నర్సరీలను ఆకస్మికంగా పరిశీలించారు. నర్సరీల నిర్వహణపై పలు సూచనలు చేశారు. లైసెన్సు రెవెన్యూ పత్రాలను నర్సరీలు యజమానులకు అందజేశారు. కార్యక్రమంలో హార్టికల్చర్ వీహెచ్ఏ ప్రవీణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలకు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలి

గుర్రంకొండ : మండలంలోని అన్ని నర్సరీలు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని వాల్మీకిపురం క్లస్టర్ ఉద్యానవనశాఖాధికారిణి లక్ష్మీప్రసన్న అన్నారు. గురువారం మండలంలోని గుర్రంకొండ, నడిమికండ్రిగ గ్రామాల్లోని నర్సరీలను ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా లైసెన్సులు లేని నర్సరీ యజమానులకు నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో వీహెచ్ఏలు నవాజ్, రమణ, పాల్గొన్నారు.

వరి పంటలో లైన్ సోయింగ్‌తో అధిక దిగుబడి

వాల్మీకిపురం : ప్రకృతి వ్యవసాయంలో వరి పంటలో లైన్ సోయింగ్‌లో వరినాట్లు వేయడం వల్ల పంటలో అధిక దిగుబడులు వస్తాయని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు రిసోర్స్ పర్సన్ పెద్ద రెడ్డెయ్య అన్నారు. గురువారం మండలంలోని చింతపర్తిలో రైతు వెంకట్రామిరెడ్డి ఎకరం పొలంలో వరి నారును కొనలు తుంచి బీజామృతంతో నారు శుద్ధి చేసి లైన్ సోయింగ్‌లో నాటించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హరినాథ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడిగా రమణారెడ్డి

పీలేరు : రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా పీలేరుకు చెందిన బి.వి. రమణారెడ్డి నియమితులయ్యారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు యర్రపరెడ్డి సురేంద్రరెడ్డి నుంచి రమణారెడ్డి నియామకపత్రం అందుకున్నారు.

నేడు జాబ్‌మేళా

ములకలచెరువు : మండలంలోని బ్లాసం డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రామ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా బెంగుళూరుకు చెందిన బ్లూడార్ట్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు హాజరవుతారన్నారు. డిగ్రీ విద్యార్హత కలిగిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లోకాయుక్త సోదరి మృతి

– నేడు చెన్నరాయునిపల్లెలో అంత్యక్రియలు



శకుంతలమ్మ (ఫైల్)

పెద్దతిప్పసముద్రం : రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి సోదరి పుల్లారెడ్డిగారి శకుంతలమ్మ (87) గురువారం కర్నూలులో మృతి చెందినట్లు సమీప బంధువు ఏఎంసీ మాజీ చైర్మన్ పి.శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. శకుంతలమ్మ ఏకైక కుమార్తె స్వర్ణలతారెడ్డిని లక్ష్మణరెడ్డి వివాహం చేసుకున్నారు. శుక్రవారం మండలంలోని టి.సదుం పంచాయతీలోని స్వగ్రామమైన చెన్నరాయునిపల్లెలో శకుంతలమ్మ అంత్యక్రియలు జరుగుతాయని శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు.

ఆర్టీసీ పురోగతికి సహకరించాలి

మదనపల్లె సిటీ : ఆర్టీసీ సంస్థ పురోగతికి సహకరించాలని ఆర్టీసీ వన్‌డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపో సిబ్బంది అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓఆర్ ఈపీకే అధికంగా తీసుకురావాలన్నారు. బంగారు హారం బస్సులో జారవిడుచుకుని దీన్ని ప్రయాణికురాలకు అందజేసిన కండక్టర్ గోపాల్‌కు ఈడీ ప్రశంసా పత్రం అందజేసినట్లు తెలిపారు. జూన్‌లో పల్లె వెలుగు సర్వీసుల్లో ఈపీకే అధికంగా తెచ్చిన అమరమ్మ, డీజిల్ ఆదా చేసిన డ్రైవర్ నాగంజిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ రేవతి, ఎంఎఫ్ రవి, గుడ్‌విల్ కంప్యూటర్స్ ఎండీ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.